Free Digital Copy From ServeNow

# పశ్చాత్తాపము

## విరిగిన మనస్సు మరియు

# క్షమాపణను

## గురించి నీవు తెలుసుకొనవలసిన

# ప్రాథమిక విషయాలు

లార్స్ బి. డన్‌బర్గ్

ServeNow

Free Digital Copy From ServeNow

***పశ్చాత్తాపము విరిగిన మనస్సు మరియు క్షమాపణను గురించి నీవు తెలుసుకొనవలసిన ప్రాథమిక విషయాలు***

***The Basic Things You Need to Know About Repentance, Brokenness and Forgiveness (Telugu)***

By: Lars B. Dunberg

Copyright © 2019 by *ServeNow*.
Used by permission.
All rights reserved.

ISBN :  978-1-964796-37-6

Scripture quotations taken from the Holy Bible, Telugu – O.V. Copyright © 2016 by Bible Society of India. Used by Permission. All Rights Reserved.

Published by ServeNow
1817 Austin Bluffs, Parkway #110,
Colorado Springs, CO 80918, USA

Free Digital Copy From ServeNow

# పశ్చాత్తాపము, విరిగిన మనస్సు మరియు క్షమాపణను గురించి నీవు తెలుసుకొనవలసిన ప్రాథమిక విషయాలు

## ఉపోద్ఘాతము

ఈ పుస్తకములో, క్రైస్తవ జీవితము కొరకైన మూడు ప్రాముఖ్యమైన పదములను చూడబోతూ ఉన్నాము: పశ్చాత్తాపము, విరిగిన మనస్సు మరియు క్షమాపణ. అవి మూడు కూడా వేరువేరుగా ఉన్నప్పటికీ, అవి ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి.

## పశ్చాత్తాపము

మత్తయి 4:17 లో, *“మనము యేసు యొక్క పరిచర్య ప్రారంభమును గురించి చదువుతాము. అప్పటినుండి యేసు పరలోక రాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడని చెప్పుచు ప్రకటింప మొదలుపెట్టెను.”*

యేసు ఇచ్చిన మొదటి సూచనలను అనుసరించటం ఎందుకు అంత ప్రాముఖ్యమైనది? ఆయన వాటిని ఎంతో ప్రాముఖ్యమైనవిగా చూసినందును బట్టి ఆయన బహిరంగ పరిచర్యలో వాటిని మొట్టమొదటిగా చెప్పటం జరిగింది.

గలిలయలో చెప్పబడిన ఆ మొదటి సందేశమునకు మన స్పందనే యేసు ఎందుకు సిలువపై మరణించాడు అన్నదానికి ప్రధాన సూచనలు. నేను ఆయన సూచనలను అనుసరించనట్లయితే, నా జీవితంలో పశ్చాత్తాపము అన్నది లేనట్లయితే, నాకు ఎందుకు ఆయన కావాలి? నాకు నిజంగా ఆయన అవసరం లేనట్లయితే, ఆయన మరణము మరియు పునరుత్థానము అన్నది నా పట్ల పూర్తిగా అర్థం లెనిదిగా అవుతుంది.

మనము లోబడుట కొరకు పశ్చాత్తాపము అన్న యేసు ఇచ్చిన ఆజ్ఞ కొంతమంది ప్రజలకు అది ఒక కష్టమైన ఆజ్ఞగా ఉంటుంది. యేసునందు విశ్వాసముంచటం అన్నది అంత కష్టమైనది కాకపోవచ్చు, యేసునందు నమ్మకముంచటం ద్వారా బాప్తీస్మము పొందుట అన్నది కూడా అనుభవించుటకు అసాధ్యమైనది కాదు – కానీ పశ్చాత్తాపము అన్నది – నీవు ఎక్కడినుండి ప్రారంభిస్తావు?

Free Digital Copy From ServeNow

పశ్చాత్తాపము అన్న పదము యొక్క అర్థము "నీ పనిని కలసి చేయటం" లేదా "మతముతో కలిసి చేయటం" అని చాలా మంది భావిస్తారు. పశ్చాత్తాపమునకు అవసరమైనది నూతనమైన విధానమును అంగీకరించటము – జీవితమును దేవుని కోణములో చూడటం. దేవుడు మనల్ని తనవైపునకు మల్లుకొనమని కోరుతున్నాడు. మనమెప్పుడైతే ఆ విధంగా చేయమో, అప్పుడు ఇతర ఫలితాలు వాగ్దానం చేయబడతాయి.

క్రొత్త నిబంధన పశ్చాత్తాపమును గురించి ఎప్పుడైతే మాట్లాడుతూ ఉందో, అప్పుడు దాని అర్థము "చింతించటము, తనకు తాను పశ్చాత్తాపపడటము". నిజానికి పశ్చాత్తాపము అనగా "పునరాలోచన, మనస్సు మార్చుకొనుట" మరియు పాపము నుండి లేదా చెడు తనము నుండి పశ్చాత్తాపపడుట అని కూడా చెప్పబడినది.

బైబిల్లోని చాలా భాగాలు మనలను నూతన జీవితమును జీవించునట్లుగా నడచుటకొరకు పశ్చాత్తాపమును గురించి మనతో మాట్లాడుతూ ఉన్నాయి. ఇక్కడ యేసు కొన్ని సూటియైన సూచనలు మనకు ఇచ్చాడు.

*"మారుమనస్సునకు తగిన ఫలములు ఫలించుడి – అబ్రాహాము మాకు తండ్రి అని మీలో మీరనుకొన మొదలుపెట్టుకొనవద్దు; దేవుడు ఈ రాళ్లవలన అబ్రాహామునకు పిల్లలను పుట్టింపగలడని మీతో చెప్పుచున్నాను."* (లూకా 3:8).

*"ఎఫెస్సులో నున్న పెద్దలకు వీడ్కోలు పలుకుతూ పౌలు ఈ విషయం మీద దృష్టి సాధించి ఈ విధంగా చెప్పాడు, మరియు ప్రయోజనకరమైనది ఏదియు దాచు కొనక బహిరంగముగాను, ఇంటింటను మీకు తెలియజేయుచు బోధించుచు, దేవుని యెదుట మారుమనస్సు పొంది మన ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచ వలెనని, యూదులకును గ్రీసుదేశస్థులకును ఏలాగు సాక్ష్యమిచ్చుచుంటినో యిదంతయు మీకు తెలియును."* (అపొస్తులుల కార్యములు 20:20–21).

పౌలు యేసును వెంబడించువారుగా ఉండుట అనగా అర్థం ఏమిటో చెబుతూ ఉన్నాడు. అది అప్పుడు, ఇప్పుడు కూడా సంఘము యొక్క బృందముగా ఉన్నది! *"మొదట దమస్కులోనివారికిని, యెరూషలేములోను యూదయ దేశమంతటను, తరువాత అన్యజనులకును, వారు మారుమనస్సు పొంది దేవునితట్టు తిరిగి మారుమనస్సునకు తగిన క్రియలు చేయవలెనని ప్రకటించుచుంటిని."* (అపొస్తులుల కార్యములు 26:20)

క్రొత్త నిబంధన ఇంకా పశ్చాత్తాపమును గురించి అపొ.కా.లలో మరియు ఆదిమ సంఘమునకు వ్రాయబడిన ఉత్తరాలలో మాట్లాడుతూ ఉంది: "వారు ఈ

Free Digital Copy From ServeNow



మాటలు విని మరేమి అడ్డము చెప్పక–అట్లయితే అన్యజనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు దయచేసియున్నాడని చెప్పుకొనుచు దేవుని మహిమపరచిరి." (అపొస్తలుల కార్యములు 11:18).

*"లేదా, దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించు చున్నదని యెరుగక, ఆయన అనుగ్రహైశ్వర్యమును సహనమును దీర్ఘశాంతమును తృణీకరించుదువా?"* (రోమా 2:4).

## దేవుని సూచనలను పాటించుట అనగా అర్థం ఏమిటి

మత్తయి 4:17 లో చెప్పబడిన పశ్చాత్తాపము కొరకైన యేసు పిలుపు అన్నది పాత నిబంధనలో చెప్పబడినట్లుగా దేశములన్నిటికీ కాదు, కాని అది వ్యక్తులకు చెందినది. అది నీకు నాకు సంబంధించినది!

ఒక మంచి స్థలములో చెత్త ప్రార్థన: "నాకు ఇవ్వు, నాకు ఇవ్వు, నాకు ఇవు" అని చేసినటువంటి తప్పిపోయిన కుమారుని గురించి యేసు చెప్పాడు. తన ఆస్తినంతటినీ పాడు చేసి కొన్ని సంవత్సరాల తరువాత, తాను పందులను మేపే పనికి కుదర్చబడ్డాడు, కాని చివరికి పందులు తినే పొట్టును తినుటకు కూడా నోచుకోలేక పోయాడు. ఆ పందులను మేపే స్థలంలో, తాను ఒక చెత్త స్థలంలో, "నేను యొగ్యుడను కాను" అన్న ఒక ఉత్తమ ప్రార్థన చేశాడు. అది నిజమైన పశ్చాత్తాప ప్రార్థన, మనము పశ్చాత్తాపపడినప్పుడు మన పరలోకపు తండ్రి ఏ విధంగా మనల్ని ఆహ్వానిస్తాడో ఆ విధంగా తన తండ్రి తనను ఇంటిలోనికి ఆహ్వానించాడు.

విశ్వాసముతో పశ్చాత్తాపము మరియు నమ్మకము అను రెండు కలవటం అన్నది పాపము పట్ల వ్యక్తిగతమైన దుఃఖము మరియు విరిగిన మనస్సు పొందటమే. ఆ విధమైన వ్యక్తిగతమైన అనుభవము పొందినప్పుడు, తప్పిపోయిన కుమారుడు మరియు పోగొట్టుకొన్న నాణెము దొరికినప్పుడు పొందుకొన్న అనుభూతి లాగా, అది పాపము పట్ల దుఃఖము మరియు క్షమాపణ పట్ల నమ్మకమును కలుగజేస్తుంది.

*"అటువలె మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిది మంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషముకంటె మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును."* (లూకా 15:7).

దుఃఖకరమైన విరిగిన మనస్సు పశ్చాత్తాపమును కలిగిస్తుంది మరియు అది రక్షణలోనికి నడిపిస్తుంది. *"దైవచిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన*

Free Digital Copy From ServeNow



*మారు మనస్సును కలుగజేయును; ఈ మారుమనస్సు దుఃఖమును పుట్టించదు. అయితే లోకసంబంధమైన దుఃఖము మరణమును కలుగజేయును."*

(2 కొరింథీయులకు 7:10)

లోకానుసారమైన దుఃఖము ఆయన ధర్మశాస్త్రమును మీరుట వలన దేవుని యొక్క శిక్షా భయమును తీసుకొని వస్తుంది. ఈ విధమైన దుఃఖము మనుషులలో మారుమనస్సు పొందుటకు ముందు చూడగలము. ఇంకొక చేతి వైపు, దుఃఖము అన్నది కేవలం విశ్వాసులలో వారు ప్రతీ దినము పొందుకొనే పశ్చాత్తాపములోను మరియు వారు పొందుకొనే పరిశుద్ధతలోను మరియు పరిశుద్ధ పరచబడుటలోను కనుగొనగలము. వారి దుఃఖము అన్నది దేవుని శిక్షా భయము వలన కాదు కాని వారికి దేవుని పట్ల ఉన్న ప్రేమను బట్టి. దేవుని బిడ్డలు నలిగిన మనస్సుతో ఉండుటకు గల కారణం వారు దేవుని పట్ల వ్యతిరేకముగా ప్రవర్తించుటను బట్టి, దేవునిని వారు వారి పాపము చేత బాధపెట్టినందును బట్టి. వారి పాపముల కొరకు తనకు తానుగా బలిగా అర్పించుకొనిన వారి రక్షకున్ని వారి పాపముల ద్వారా అతిక్రమించుట వలన వారు దుఃఖమును పొందుకొన్నారు, 1 తిమోతీ 2:6 లో చెప్పినట్లుగా... *"ఈయన అందరికొరకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనెను. దీనినిగూర్చిన సాక్ష్యము యుక్త కాలములయందు ఇయ్యబడును."*

పశ్చాత్తాపము అన్నది లేకుండా ఎవరూ కూడా దేవునితో మరియు దేవుని కొరకు జీవించలేరు. *"కాబట్టి మనము దేవుని సంతానమై యుండి, మనుష్యుల చమత్కార కల్పనలవలన మల్చబడిన బంగారమునైనను వెండినైనను రాతినైనను దేవత్వము పోలి యున్నదని తలంపకూడదు. ఆ అజ్ఞానకాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు."* (అపొస్తలుల కార్యములు 17:29-30).

ఎవరు కూడా దేవుడు లేకుండా నిత్యత్వములో ఉండుటను ఆయన కోరుకోవటం లేదు. అందుకే ఆయన మనపట్ల అంతగా దీర్ఘశాంతము చూపుతున్నాడు! *"కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమునుగూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడైయున్నాడు."* (2 పేతురు 3:9).

పశ్చాత్తాపము అన్నది కేవలం పాపముతో కూడిన కార్యములైన అబద్ధాలు లేదా మోసము లేదా దొంగతనము చెయుటను మానివేయటం మాత్రమే కాదు ఆ ప్రాంతములో మీ విషయాలను బట్టి నీవు బాధపడటం మాత్రమే కాదు, అది కేవలం

Free Digital Copy From ServeNow

నీ సొంతగా చేయటం మాత్రమే కాదు, నీకు నీవుగా పైకి ఎదగడము ద్వారా అభివృద్ధి చెందము.

దానికి బదులుగా, పశ్చాత్తాపము అనగా మారుమనస్సు లేద దైవికమైన దుఃఖము వలన మరియు దేవుని మంచితనము వలన పొందిన మంచి క్రియలు. ఇద్దరు కుమారులు కలిగిన తండ్రి తన కొరకు పనిచెయమని అడిగిన కథను యేసు చెప్పిన విధంగా దాని యొక్క ఫలితము మార్పు పొందిన జీవితము. *"వాడు పోను అని యుత్తరమిచ్చెను గాని పిమ్మట మనస్సు మార్చుకొని పోయెను."*

(మత్తయి 21:29)

## పశ్చాత్తాపమును తీసుకొని వచ్చుటకు దేవుడు ఉపయోగించు సాధనములు: దేవుని వాక్యము మరియు ఆయన ఆత్మ శక్తి.

ఎఫెస్సీ 5:10 , దేవునికి ఏది ఇష్టమో దానిని కనుగొనమని మనలను ప్రోత్సహిస్తూ ఉంది. తరువాత, పౌలు ఎఫెస్సీ సంఘమునకు మరలా వ్రాస్తూ, *"దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. ఇందు నిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువుయొక్క చిత్తమేమిటో గ్రహించుకొనుడి."* (ఎఫెసీయులకు 5:15-17)

పశ్చాత్తాపమునకు మార్గమును కనుగొనుట కంటే ప్రాముఖ్యమైనది ఏది కాదు. ప్రాథమికంగా, చరిత్ర ప్రారంభములో మానవాళి పాపము చేసి పడిపోయినప్పటి నుంచి మనము ఏదీ ఎక్కువగా కొదువ కలిగి లేము.

ఆశ్చర్యమైన విషయం ఏమిటంటే, మన జీవితంలో కలిగే కష్టాలను బట్టి మనపట్ల జరిగిన పరిస్థితులను బట్టి, మన బాధలు, దుఃఖము మరియు నిరాశా, నిస్పృహలను బట్టి మనము చాలా సులువుగా ఎడుస్తూ ఉంటాము. మన సొంత జీవితాలను బట్టి మనము ఏడవటంపోయి, మనము ఎప్పుడు సరిగానే ఉన్నాము అని అనుకుంటు ఉంటాము.

మన జీవితాల్లో మనం స్వార్థంతో మరియు సొంత భావనతో ఉంటాము. మనలను మనము నిందించుకోవటం బదులు, మనం ఇతరులను నిందించాలని అనుకొంటాము. కొన్ని సందర్భాలలో దేవున్ని సైతం నిందిస్తూ ఉంటాము, ఎందుకంటే మనము కేవలం ఆయన మార్గములను అర్థం చేసుకోలేము.

Free Digital Copy From ServeNow



మొదటిగా, మనము పశ్చాత్తాపమును మన జీవితములో అనుభవించ లేదు అన్న విషయాన్ని గ్రహించాలి. రెండవదిగా, మనకు మనముగా పశ్చాత్తాపమును కలిగించలేము. మూడవదిగా, పరిశుద్ధాత్మ దేవునిని మనతో మాట్లాడమని మనము కోరాలి. ఆయన తండ్రి యైన దేవుని యొక్క ఆత్మ. ఆయన కుమారుడైన క్రీస్తు యొక్క ఆత్మయై ఉన్నాడు. ఆయన భయపడే వాడు కాడు. ఆయన మన హృదయాలను మెత్తనైనవిగా మరియు విరిగిన హృదయాలుగా, మన పాపములను బట్టి దుఃఖ పడు వారినిగా మారుస్తాడు. ఇది మన జీవితంలో దేవుని కృప ద్వారా జరుగుతుంది.

యేసు సిలువపై మనకొరకు చేయవలసినదంతా చేశాడు! కొన్ని నిమిషాలు నీవు ఏకాంతముగా గడిపి మరియు నీ జీవితాన్ని ఒకసారి సంపుర్ణమైన నమ్మకముతో పునరాలోచించుకొ. నీకు మాత్రమే తెలుసు అన్న వాటిని బట్టి పరిశుద్ధాత్ముడు నీతో మాటలాడనీయి. వాటి గురించి ఆయనకు తెలుసు! ఆతరువాత ఇంకొంత సమయము కలువరి (గొల్గోత) కథను కొంత సేపు క్రొత్త నిబంధనలో నుంచి ధ్యానించు మరియు నీ లోపల నిన్ను బాధపరచే వాటి విషయమై ఆయన మరణించి నీకు విడుదల నిచ్చాడొ గమనించు. నీ హృదయపు లోతుల్లోనున్న గదుల లోనుంచి దానిని బయటకు రానివ్వు. అప్పుడు దానినుంచి నీ నిమిత్తం సిలువలో మరణించిన ఆ యేసు వైపు తిరుగు. అకస్మాత్తుగా, నీవు నీ కష్ట పరిస్థితుల నుండి ఆనందం వైపు మల్లుకొంటావు. ఇక అది ముగిసిపోయింది! ఆయన నిన్ను విడిపించాడు!

## దేవుని సూచనలను అనుసరించుట ద్వారా కలిగే ఫలితాలు

పశ్చాత్తాపము మనలను ఒక గొప్ప మార్పు లోనికి నడిపిస్తుంది. ఉదాహరణకు, యేసు క్రీస్తును సిలువవెసిన కొందరు ఆ తరువాత క్రైస్తవులుగా మారి సిలువ వెయబడిన క్రీస్తును ఆరాదించి మరియు ఆయనను సెవించారు! వారు పెంతెకొస్తూ దినము రోజు పశ్చాత్తాపమును గూర్చిన సందేశము వినినప్పుడు, వారు వారి పాపములను విడిచి పెట్టి క్రీస్తు నందు విశ్వాసము వైపునకు మల్లుకొన్నారు మరియు వారు సంఘములో చేర్చబడ్డారు.

క్రైస్తవులను హింసించి మరియు అనేకుల చావునకు కారకుడైన సౌలు, యేసు క్రీస్తు పరిచారకుడుగా మరియు పౌలుగా మార్చబడ్డాడు. పౌలును మార్చిన విషయం ఏమిటి? ఆయన పశ్చాత్తాప పడ్డాడు.

పౌలు మరియు సీలలు చెరసాలలో ఉన్నప్పుడు వారికి కాపలాగా ఉన్న ఫిలిప్పీ జైలు అధికారి ఒక అన్యుడు. మధ్య రాత్రి సమయంలో ఒక పెద్ద భూకంపము

Free Digital Copy From ServeNow



ఆ చెరసాలను బద్దలు చేసి, అందులో ఉన్న ఖైధీల సంకెళ్ళు ఊడిపోయిన సందర్భంలో, ఆజైలు అధికారి మారుమనస్సు పొందాడు. ఆయన జీవితంలో ఒక గొప్ప పశ్చాత్తాప పరిస్థితులను అనుభవించాడు.

నేను పెరిగిన చోట సంఘములో ఒక త్రాగుబోతు అయిన నావికుడు ఆ సంఘమునకు రావటం నాకు గుర్తు ఉంది. ఆయన వచ్చి ఆ ఆరాధనను ఆటంక పరచేవాడు. అది అంగీకరించబడె దినాల్లో, తన చేతుల నిండా పచ్చ బొట్టు పొడిపించుకొని ఉండేవాడు. అతను ఒక సభ్యత లేని వాడుగా ఉండేవాడు మరియు అతని నుంచి మురికివాసన వస్తూ ఉండేది. కాని ఒకానొక దినము ఆయనను పరిశు ద్ధాత్ముడు తాకాడు. ఆయన తన పాత జీవితానికి వీడ్కోలు పలికాడు (పశ్చాత్తాప పడ్డాడు) మరియు తాను క్రీస్తు వైపునకు మల్లుకొన్నాడు.

ఈ దినాల్లో పశ్చాత్తాపము అన్నది సంభవాత్మక మార్పులను కూడా తీసుకొని వస్తుంది. నీకు ఒకవేళ అబద్ధములు చెప్పటం అన్నది ఒక అలవాటుగా ఉన్నట్లయితే, నీవు అకస్మాత్తుగా సత్యము చెప్పుటకు ప్రయత్నిస్తావు. ఎందుకంటే సత్యమైన క్రీస్తు నిన్ను మార్చి వేశాడు. నీవు చిన్న చిన్న వాటిని, అవి వస్తువులే కావచ్చు లేద డబ్బుకు సంభందించినదే అయి ఉండవచ్చు లేక పన్ను శాఖకు సంభందించినది అయినది ఏదైనా దొంగిలించి ఉన్నట్లైతే, నీకు చెందని వాటిని నీవు తిరిగి యిచ్చివేస్తావు! జక్కయ్యను గురుతుకు తెచ్చుకొ, ఒక చిన్న పన్నులు వసూలు చేసే అధికారి, చెట్టుపైన కూర్చుని యేసుని చూస్తూ ఉండగా యేసుని కలుసుకొన్నాడు. అతడు తాను ప్రజల వద్ద నుండి అన్యాయంగా తీసుకొన్న వాటికి బదులుగా నాలుగు రెట్లు తిరిగి చెల్లించాలని అనుకొన్నాడు. అది పశ్చాత్తాపము యొక్క ప్రతిఫలము.

ఎప్పుడైతే పరిశుద్ధాత్మ దేవుడు నీపై దోషారోపణ చేస్తాడో, అప్పుడు పాపము నీకు స్పష్టముగా కనిపిస్తుంది. ఎప్పుడైతే పశ్చాత్తాపమును నిజముగా అనుభవించటం జరుగుతూందో, అప్పుడు నీవు ఇక ఒకవేళ నేను పాపము చేస్తే, లేక "నేను పాపము చేశాను నన్ను క్షమించండి, కాని అది సరదా కాదు"! అని నీవు ఇక చెప్పవు. పశ్చాత్తాపము అన్నది మనలోని ప్రతి నరమును ప్రభావితం చేసి మరియు దేవుని వాక్యమును పొందుకొని దానిని ప్రేమించేవానిగా మరియు ఎటువంటి పరిస్థితుల్లోనైనా ఆ వాక్యమునకు లోబడే వానిగా నిన్ను మార్చి వేస్తుంది.

పశ్చాత్తాపము అన్నది మారుమనస్సును లేదా చిత్తమును కలిగి ఉన్నది. దేవుడు మన ఆలోచనలను నియంత్రిస్తూ వాటిని ప్రభావితం చేస్తాడు. "మేము

Free Digital Copy From ServeNow

*వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపెట్టి..."* (2 కొరింథీయులకు 10:5).

యేసు యొక్క మొదటి సూచనలను అనుసరించటం మరియు ప్రతీ దినము మారుమనస్సును, మార్గము మరియు హృదయమును అనుభవించటము అన్నది నిజముగా ఎంత సంతోషకరమైన విషయం.

## పశ్చాత్తాపము యొక్క ఫలితాలు
## నూతనమైన ఆకలిని పొందుకోవడము

*"క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై, నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము, ఆ పాలను అపేక్షించుడి".* (1 పేతురు 2:2-3).

*"నీ ఉపదేశమువలన నాకు వివేకము కలిగెను తప్పుమార్గములన్నియు నా కసహ్యములాయెను. నూన్. నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది."* (కీర్తనలు 119:104-105).

*"తన మహిమనుబట్టియు, గుణాతిశయమునుబట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసినవాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున, దేవునిగూర్చినట్టియు మన ప్రభువైన యేసునుగూర్చినట్టియునైన అనుభవజ్ఞానమువలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక! ఆ మహిమ గుణాతిశయములనుబట్టి ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను."* (2 పేతురు 1:2-4).

## జరుగుతూ ఉన్న పరిస్థితుల్లో మనము పాలిభాగస్థులం అవుతాము

మనము మొదట క్రీస్తును కనుగొన్నప్పుడు మనము ఆ విషయమును గురించి మాట్లాడుటకు ఇష్టపడెవారము, దానిని గురించి పాడెవారము, మరియు దానిని బట్టి స్తుతించె వారముకాని ఈ లోక సంబంధమైన విషయాలను గూర్చిన భారమును కలిగి ఉన్నప్పుడు, ఈ లోకపు ఆత్మ "నా పాపములను క్షమించగలిగిన దేవుడు ఎవరైనా వున్నారా" అన్న ఆనందమును నెమ్మదిగా నీలో అణచి వేస్తుంది.

Free Digital Copy From ServeNow



మనము మన పాపముల చేత మరియు మన బలహీనతల చేత బంధింప బడిన వారమై ఉంటిమి అన్న విషయాన్ని మనము అంగీకరించవలసిన వారమై ఉన్నాము. ప్రతి దిన పశ్చాత్తాపమును గూర్చి లేదా యేసు పరిశుద్ధ పరచే విషయమును గురించి మనకు ఏమీ తెలియదు. కాబట్టి మనము ఇవేవి తెలియకుండానే, మనము దూరముగా ఇంకా దూరముగా క్రీస్తుకు దూరముగా వెళ్లే మార్గమునకు వెళ్లిపోయాము.

మనము యేసు పట్ల కలిగి ఉన్న ప్రేమ నులివెచ్చనిదిగా మారిపోయింది. ఎవరైతే నిజంగా చింతిస్తు మరియు బాధను కలిగి ఉన్నారో మరియు ఎవరికైతే క్షమాపణ ఇవ్వబడినదో, వారు యేసు పట్ల ప్రేమను కలిగి ఉండుటలో మంటను కలిగి ఉన్నారు. ప్రతి దినము పశ్చాత్తాపము లేని జీవితము అన్నది ఆత్మీయంగా దీన స్థితిలో ఉన్నది. అది ఎటువంటి సంతోషము మరియు శక్తిని కలిగి లేదు మరియు అటువంటి జీవితము ఆత్మీయ ఫలములను ఫలించుటలో కొదువకలిగి ఉంటుంది. అటువంటి జీవితాల్లో పరలోకము అన్నది "అటువంటి వారికి లేదు".

## పరిశుద్ధాత్ముడా, నీవు లేకుండా నేను ఏమి కాను

కొన్ని సంవత్సరాలుగా నా హృదయాన్ని ఎంత సులువుగా కఠినపరచుకొన్నాను మరియు విచక్షణ జ్ఞానము లేకుండా జీవించానో నేను గమనించాను. ఎవరు కూడా గుర్తించలేని భాధకు అది కారణమయింది. కఠినమైన హృదయాలు మనల్ని ఆత్మీయ మరణమునకు నడిపిస్తాయి! నా మార్గదర్శకులు ఒకరు ఒకసారి ఈ విధంగా చెప్పేరు, లార్స్, ఇలా దినమును ప్రారంభించు పరిశుద్ధాత్ముడా, నా జీవితంలో యేసు శక్తి లేనట్లయితే నేను శూన్యము. నిన్ను బాధపరచే విషయం నా హృదయపు లోతుల్లో ఏది ఉన్నదో దానిని నాకు చూపించు అన్న ప్రార్థనతో ప్రారంభించు వారిని బట్టి నేను ఎంతగానో దేవున్ని స్తుతిస్తూ ఉన్నాను. నేను దానిని బట్టి పశ్చాత్తాపపడ్డాను, "ప్రభువా, నీ శక్తి చేత ఏది సరియైనదో దానిని నేను చేస్తాను." అని చెప్పాను. కీర్తనాకారుడైన దావీదు చెప్పిన నూతనమైన మనస్సుకు అది మొదటి మెట్టు. ఇది మన ప్రతి దిన ప్రార్థన అయి ఉండాలి, కేవలం నాకు మాత్రమే కాదు కాని మన అందరి ప్రార్థన అయి ఉండాలి.

సువార్త చేరుకొనే ఒకే ఒక మార్గము పశ్చాత్తాపము. అవును, రక్షణ అన్నది కేవలం కృప ద్వారా మాత్రమే, కాని పశ్చాత్తాపము అన్నది దేవుని క్షమాపణను స్వీకరించుట ద్వారా మాత్రమే పొందగలము. క్రీస్తులో ఒక గొప్ప జీవితమును జీవించుటకు ఒక మార్గమై ఉన్నది. ఎప్పుడైతే నీవు ఆయన క్షమాపణను

Free Digital Copy From ServeNow



పొందుకొంటావో, అప్పుడు నీవు నిజమైన రక్షణ ఆనందమును పొందుకొనగలవు మరియు నీ చుట్టూ ఉన్న ఇతర క్రైస్తవేత్తరుల వలే ఇక నీ జీవితం ఎప్పటికీ కనబడదు.

# విరిగిన మనస్సు

## నలిగిన మనస్సును గురించిన పరిచయము

దేవుడు తన ప్రజలకు ఆయన సన్నిధిని మరియు ఆయన మహిమను కనబరచాలని కోరుకుంటున్నాడు. ఆయన మన హృదయాలను తన ప్రేమతో మరియు తన ఆత్మతో నింపాలని కోరుకుంటున్నాడు. ఎండిపోయిన మరియు దప్పికతో నిండిన మన జీవితాల్లో ఆయన తన కృపను కుమ్మరించాలని కోరుకుంటున్నాడు. మన హృదయాల్లో మండిన ఆ మొదటి ప్రేమను తిరిగి తీసుకొని రావాలని కోరుతున్నాడు, తెగిపోయిన సంబంధాలను తిరిగి కట్టాలనుకుంటున్నాడు మరియు మన జీవీత భాగాల్లో అవసరమైన మరమ్మత్తులు చేయాలనుకుంటున్నాడు. ఇవన్నీ కూడా విరిగిన మనస్సుతో మరియు తగ్గింపు వలన ప్రారంభం అవుతాయి.

విరిగిన మనస్సు ద్వారా మనము పరిశుద్ధుడైన దేవుని యొద్దకు రాగలము. నాశనం కాబడిన మానవ హృదయాలను మరియు సంబంధాల ప్రతి పరిస్థితికి ఇది ఒక దేవుని పరిహారము. మనలో చాలా మందిమి ఒంటరి తనం వలన, భయము వలన, నాశనమైన సంబంధాల వలన, బహిరంగంగా ఉద్దేశాలను వ్యక్త పరచుటలో విఫలమవటం వలన, తరముల మధ్య తేడాలు మరియు కుటుంబాలలో ఉన్నకష్టాలు, పరిష్కరించబడని విబేధాలు, అపరాధము, అవమానము, వ్యసనములు, వేషధారణ, మనలో మనకు ఉన్న పోరాటాలు. ఈ విధమైనటువంటి సమస్యల వేళ్లు గర్వంలో నుంచి పుట్టినవి. నిజమైన విరిగిన మనస్సు మరియు తగ్గింపును కలిగి ఉన్నప్పుడు అవన్నీ కూడా పతనం అవుతాయి.

నీ జీవితంలో దేవుని కృప అను తాజా శక్తి కావాలా? నీవు అసాధారణమైన స్థలంలో జీవించాలని మరియు ఉచితమైన దేవుని ఆత్మ ప్రవాహమును ఆనందించాలని, సమృద్ధి జీవమును అనుభవించాలని ఆశిస్తున్నావా? నీ నడకను రోగమయముగా చేసిన నీ స్వార్థ విధానాలు మరియు నీ సంబంధాలను విషమయం చేసిన వాటినుండి నీవు విడిపింపబడాలని కోరుకుంటున్నావా?

పాత నిబంధన ప్రవక్త అయిన యిర్మియా అర్థం చేసికొన్నది ఏమిటి అంటే హృదయము దేవుని దృష్టిలో ప్రధానమైనది మరియు అటువంటి హృదయము పాడైనట్లైతే శరీరమంతా పాడవుతుంది.

Free Digital Copy From ServeNow



దాదాపుగా 70 వచనాలు హృదయమును గురించి దేవుని వాక్యములో చెప్పబడ్డాయి. *“ఈ జనులు తిరుగుబాటును ద్రోహమును చేయు మనస్సుగల వారు, వారు తిరుగుబాటు చేయుచు తొలగి పోవుచున్నారు”.* (యిర్మియా 5:23) *“యెరూషలేమా, నీవు రక్షింపబడునట్లు నీ హృదయములో నుండి చెడుతనము కడిగివేసికొనుము, ఎన్నిళ్ళ వరకు నీ దుష్టాభిప్రాయములు నీకు కలిగియుండును?”* (యిర్మియా 4:14).

యేసు మాట్లాడుతున్నప్పుడు అదే పద్ధతిని అనుసరించాడు. “వేషధారులారా – *ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు  అని యెషయా మిమ్మునుగూర్చి ప్రవచించిన మాట సరియే అని వారితో చెప్పి!”* (మత్తయి 15:7-9).

సువార్త యొక్క శుభవార్త ఏమిటంటే, మనము మోసపరచబడిన, నాశనమైన మన హృదయాలకు యేసు క్రీస్తు ఒక స్వస్థతను సిద్దం చేశాడు. ఆయన మరణం ద్వారా మరియు ఆయన పునరుత్థానం ద్వారా యెహెజ్కేలు వ్రాసిన విషయాలను యేసు నెరవేర్చాడు. *“మీ అపవిత్రత యావత్తు పోవునట్లు నేను మీ మీద శుద్ధజలము చల్లుదును, మీ విగ్రహములవలన మీకు కలిగిన అపవిత్రత అంతయు తీసివేసెదను. నూతన హృదయము మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల ననుసరించువారినిగాను నా విధులను గైకొను వారినిగాను మిమ్మును చేసెదను.”* (యెహెజ్కేలు 36:25-27).

నా పరిచర్య మొదటి దినాల్లో, నాకు చర్చ్‌లో ఒక ఆఫీసు గది ఉండేది, అది లండన్‌లోని రాయ్ హసన్ అనే సుపరిచితమైన కాన్ఫరెన్స్ మినిస్ట్రీ స్థాపకుడు మరియు ఎక్కువగా అమ్ముడయిన పుస్తకము, కల్వరి దారి రచయిత ప్రక్కనే ఉండేది. ఆయన తన పుస్తకంలో “విరిగిన మనస్సు అన్నది ఉజ్జీవమునకు ఆరంభము. అది బాధాకరమైనది, అది అవమానకరమైనది, కాని వెళ్లటానికి అది ఒక్కటే మార్గం” అని రాశాడు.

మనకు దేవుడు దూరంగాను మరియు దగ్గరగాను ఉన్నట్లుగా అనిపిస్తుంది: *“మహా ఘనుడును మహోన్నతుడును పరిశుద్ధుడును నిత్యనివాసియునైనవాడు ఈలాగు సెల విచ్చుచున్నాడు –నేను మహోన్నతమైన పరిశుద్ధస్థలములో నివసించు వాడను అయినను వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును నలిగినవారి*

Free Digital Copy From ServeNow



*ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును వినయముగలవారియొద్దను దీనమనస్సు గలవారియొద్దను నివసించుచున్నాను."* (యెషయా 57:15).

దేవుని కను గ్రుడ్డు గా పిలువబడిన రాజైన దావీదు, తాను దేవుని యెదుట విరిగిన మనస్సుతో ఈ మాటలను వ్రాశాడు; *"దేవా, నాయందు శుద్ధహృదయము కలుగజేయుము నా అంతరంగములో స్థిరమైన మనస్సును నూతన ముగా పుట్టించుము. నీ సన్నిధిలోనుండి నన్ను త్రోసివేయకుము నీ పరిశుద్ధాత్మను నాయొద్దనుండి తీసివేయకుము."* (కీర్తనలు 51:10–11)

నీవు మొదటగా విరిగిన మనస్సును పొందకుండా నీవు ఎప్పటికీ దేవుని ఉజ్జీవమును పొందుకొనలేవు. ఐరొపాలో ఉజ్జీవ సమయంలో బాగా ప్రాచూర్యం పొందిన ఉజ్జీవము వాల్ష్ ఉజ్జీవము సమయంలో, ఒకానొక నాయకుడు, ఇతరులు ఎవరో ఈ విధంగా ప్రార్థన చేస్తూ ఉంటే విన్నాడు, "ఓ ప్రభువా, మమ్ములను వంచు," గట్టిగా అరుస్తూ, "ఓ ప్రభువా, నన్ను వొంచు."

*"దేవుని యొద్దకు రండి, అప్పుడాయన మీయొద్దకు వచ్చును, పాపులారా, మీ చేతులను శుభ్రముచేసికొనుడి; ద్విమనస్కులారా, మీ హృదయములను పరిశుద్ధపరచుకొనుడి. వ్యాకుల పడుడి, దుఃఖపడుడి, యేడువుడి, మీ నవ్వు దుఃఖమునకును మీ ఆనందము చింతకును మార్చుకొనుడి. ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి. అప్పుడాయన మిమ్మును హెచ్చించును."* (యాకోబు 4:8–10)

## విరిగిన మనస్సుకు అవసరమైనవి

విరిగిన మనస్సు అన్నది ఒక భావన లేక ఒక ఉద్రేక పూరితమైనది కాదు. దీనికి మన చిత్తము యొక్క క్రియలు మరియు ఎంపిక అవసరమై ఉన్నది. ఇది కేవలం ఒక సారి పొందుకొనే అనుభవం కాదు, కాని మన జీవితంలో జరిగే జీవితకాల మార్పు.

విరిగిన మనస్సు అనగా మన సొంత చిత్తమును పగులగొట్టటము. మనము సాధారణంగా "కాదు ప్రభువా" అని చెబుతు ఉంటాము కాని ఇది "అవును ప్రభువా" అని చెప్పటం!

పాత నిబంధనలో విరిగి నలిగిన అను పదము వాడబడినది, అది ఒక కఠినమైన రాతి నేలను మెత్తనైన సుద్దపొడిగా మార్చటం. దేవుడు దేనిని పగులగొట్టాలని అనుకుంటున్నాడు? మన సొంత చిత్తమును పగులగొట్టాలని అనుకొంటున్నాడు.

Free Digital Copy From ServeNow



విరిగిన మనస్సుదేవుని నుంచి మన వ్యక్తిగతమును తీసివేస్తుంది. విరిగిన మనస్సు మన హృదయములోని కఠినత్వాన్ని మెత్తనిదిగా చెస్తుంది, దానిని బట్టి దేవుని వాక్యమనే విత్తనము పడి ఎదిగి ఫలిస్తుంది. అది రెండంచెల సంబంధము. ...ఒకటి దేవునితో మరియు మన తోటి సహోదరీ సహోదరులతో. *"అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును."* (1యోహాను 1:7). మన జీవితాలు ఆయనకు తెరచి ఉన్నాయి, కాబట్టి అదే విధంగా మనతో కూడా ఉన్నవారితో వెలుగులో నడవండి.

పాత నిబంధనలో ఇద్దరు రాజులను గురించినా కథ ఉన్నది, వారు సౌలు మరియు దావీదు. వారిరువురూ కూడా పాపము చేసినవారే, వారిరువురూ కూడా తీవ్రమైన తప్పులు చేసినవారే. అయినప్పటికీ, సౌలు గర్వముతో ఉండి దేవుని స్వరము పట్ల ఆయన జీవితంలో సున్నితముగా ఉండలేకపోయాడు. కాని దావీదు అయితే తన జీవితమును బట్టి విరిగిన మనస్సు గలవాడై మరియు దేవున్నితనను క్షమించి మరియు శుద్ధి చేయమని కోరాడు.

క్రొత్త నిబంధనలో ఇద్దరు వ్యక్తులు ప్రార్థించుటకు దేవాలయమునకు వెళ్లారు. *"ప్రార్థనచేయుటకై యిద్దరు మనుష్యులు దేవాలయమునకు వెళ్లిరి. వారిలో ఒకడు పరిసయ్యుడు, ఒకడు సుంకరి. పరిసయ్యుడు నిలువబడి–దేవా, నేను చోరులును అన్యా యస్థులును వ్యభిచారులునైన యితర మనుష్యులవలెనైనను, ఈ సుంకరివలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. వారమునకు రెండు మారులు ఉప వాసము చేయుచు నా సంపాదన అంతటిలో పదియవ వంతు చెల్లించుచున్నానని తనలోతాను ప్రార్థించు చుండెను. అయితే సుంకరి దూరముగా నిలుచుండి, ఆకాశమువైపు కన్నులెత్తుటకైనను ధైర్యముచాలక రొమ్ము కొట్టుకొనుచు–దేవా, పాపినైన నన్ను కరుణించుమని పలికెను. అతనికంటె ఇతడు నీతిమంతుడుగా తీర్చబడి తన యింటికి వెళ్లెనని మీతో చెప్పుచున్నాను. తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడుననియు తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడుననియు చెప్పెను."* (లూకా 18:10–14 ).

బైబిల్ ఆ మాటలను బలపరుస్తుంది: *"అపహాసకులను ఆయన అపహసించును దీనునియెడల ఆయన దయ చూపును."* సామెతలు 3:34. '

Free Digital Copy From ServeNow



*"యెహోవా మహోన్నతుడైనను ఆయన దీనులను లక్ష్యపెట్టును ఆయన దూరమునుండి గర్విష్ఠులను బాగుగా ఎరుగును."* (కీర్తనలు 138:6).

## నీ జీవితమును నీవు సంపాదించుకొనుటకు ఒకే ఒక మార్గము నీవు దానిని పోగొట్టుకొనటమే

నిజమైన ఆరాధన విరిగిన మనస్సు మరియు తగ్గింపుతోనే ప్రారంభం అవుతుంది. మన పాపములను బట్టి మనము దుఃఖపడటము అన్నది పశ్చాత్తాపమునకు నడిపిస్తుంది, అది క్షమాపణకు మనల్ని నడిపిస్తుంది, క్షమాపణ అన్నది దేవునిని స్వతంత్రముగా ప్రేమించుటకును మరియు ఆయనను ఆరాధించుటకును నడిపిస్తుంది. మనము దేవుడు ఎవరు, మరియు ఆయన మనకు ఏమి చేశాడు మరియు ఆయన మనల్ని ఏ విధంగా జీవించాలని కోరుతున్నాడు అని మనం గ్రహించినప్పుడు, అది మనలను విరిగిన మనస్సులోనికి నడిపిస్తుంది.

## దేవుడు సన్నివేశాలను మరియు విరిగిన మనస్సు గల వారిని వాడుకుంటాడు

ఆయనను దేవుడు ఒక కుమ్మరివాని ఇంటికి వెళ్లామని చెప్పిన పాత నిబంధన లో మనం ప్రవక్త యైన యిర్మీయా గురించి చదువుతాము. *"...నీవు లేచి కుమ్మరి యింటికి పొమ్ము, అక్కడ నా మాటలు నీకు తెలియజేతును? నేను కుమ్మరి యింటికి వెళ్లగా వాడు తన సారెమీద పని చేయుచుండెను? కుమ్మరి జిగటమంటితో చేయుచున్నకుండ వాని చేతిలో విడిపోగా ఆ జిగటమన్ను మరల తీసికొని కుమ్మరి తనకు యుక్తమైనట్టుగా దానితో మరియొకకుండ చేసెను."* (యిర్మీయా 18:2–4).

క్రొత్త నిబంధనలో యేసును అభిషేకించుటకు వచ్చిన ఒక స్త్రీ గురించి మనము చదువుతాము, ఆమె బుడ్డీ నిండుగా ఖరీదైన అత్తరును యేసు వద్దకు తీసుకొని వచ్చింది. తనకు ఉన్న సమస్తము యేసుకు ఇచ్చుటకు గాను తాను తీసుకొని వచ్చిన అత్తరు బుడ్డీని పగులగొట్టింది.

యేసు అప్పగింప బడుటకు ముందు రాత్రి తన శిష్యులతో కలసి పునరుత్థాన భోజనము చేశాడు. ఆ భోజన సమయంలో ఆయన రొట్టెను పట్టుకొని మరియు విరిచి ఇది మీ కొరకై నలుగగొట్టబడుచున్న నా శరీరము అని చెప్పాడు.

Free Digital Copy From ServeNow



దాని వెంటనే, యేసు సిలువ వెయబడ్డాడు, ఆయన శరీరము విరిచి వెయబడింది మరియు ఆయన రక్తం మన పాప క్షమాపణ నిమిత్తమై చిందించబడినది.

## విరిగిన మనస్సునకు కావలసినది దేవుని చొరవ మరియు మన స్పందన

దేవుడు ఆయన వాక్యము ద్వారా మరియు ఆయన ఆత్మ ద్వారా మాట్లాడుతాడు. పరిశుధాత్ముడు ఎప్పుడైతే దేవుని వాక్యమును వెలిగింప జేస్తాడో అప్పుడు అది దాని శక్తితో మనల్ని విరుగగొడుతుంది. *నా మాట అగ్నివంటిదికాదా? బండను బద్దలుచేయు సుత్తెవంటిది కాదా?* (యిర్మీయా 23:29).

దేవుడు పరిస్థితులను మరియు ప్రజలను వారిలో విరిగిన మనస్సు కలుగజేయుటకొరకు క్రీస్తు శరీరము మన జీవితములో వాడుకొంటాడు. ఈ దినము, దేవుడు నిన్ను విరిచివేయునంత వరకు ఎదురుచూడకు; దానికి బదులుగా, విరిగిన మనస్సు పొందుకొనుటకు ఆయనను వేడుకో.

*“దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుండుడి.”* (1 పేతురు 5:6).

## క్షమాపణ

## క్షమాపణను గురించి బైబిల్ ఏమి చెబుతుంది

దేవుడు కృప గలిగినవాడు మరియు దయ కలిగిన వాడుగా ఉన్నాడు. ఎవరైతే హృదయ పూర్వముగా అయన యొద్దకు వచ్చి వారి పాపములను బట్టి క్షమాపణను వేడుకొంటారొ, అట్టి వారిని ఆయన క్షమిస్తాడు. నూతనమైన ప్రారంభమునకు ఎప్పుడు ఒక అవకాశము ఉంటుంది.

*“నా దోషమును కప్పుకొనక నీ యెదుట నాపాపము ఒప్పుకొంటిని – యెహోవా సన్నిధిని నా అతిక్రమములు ఒప్పు కొందుననుకొంటిని. నీవు నా పాపదోషమును పరిహరించియున్నావు.”* (కీర్తనలు 32:5)

*“మా రక్షణకర్తవగు దేవా, నీ నామ ప్రభావమునుబట్టి మాకు సహాయము చేయుము నీ నామమునుబట్టి మా పాపములను పరిహరించి మమ్మును రక్షింపుము.”* (కీర్తనలు 79:9)

*“అయినను జనులు నీయందు భయభక్తులు నిలుపునట్లు నీయొద్ద క్షమాపణ దొరుకును.”* (కీర్తనలు 130:4)

Free Digital Copy From ServeNow

"మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము. మమ్మును శోధనలోకి తేక దుష్టునినుండి మమ్మును తప్పించుము. మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు." (మత్తయి 6:12-15).

"ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింప బడుచున్న నిబంధన రక్తము." (మత్తయి 26:28 )

"తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మునుగూర్చి తీర్పు తీర్చబడదు; నేరము మోపకుడి, అప్పుడు మీ మీద నేరము మోపబడదు; క్షమించుడి, అప్పుడు మీరు క్షమింపబడుదురు." (లూకా 6:37)

"మీ విషయమై మీరే జాగ్రత్తగా ఉండుడి. నీ సహోదరుడు తప్పిదము చేసినయెడల అతని గద్దించుము; అతడు మీరు మనస్సు పొందిన యెడల అతని క్షమించుము". (లూకా 17:3)

"యేసు - తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను. వారు ఆయన వస్త్రములు పంచుకొనుటకై చీట్లువేసిరి." (లూకా 23:34)

"చిన్నపిల్లలారా, ఆయన నామముబట్టి మీ పాపములు క్షమింపబడినవి గనుక మీకు వ్రాయుచున్నాను." (1 యోహాను 2:12)

"పేతురు-మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు." (అపొస్తలుల కార్యములు 2:38)

"ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందునని ప్రవక్తలందరు ఆయననుగూర్చి సాక్ష్య మిచ్చుచున్నారనెను." (అపొస్తలుల కార్యములు 10:43)

"దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది." (ఎఫెసీయులకు 1:7)

"ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనినయెడల ఒకని నొకడు సహించుచు ఒకని నొకడు క్షమించుడి, ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి." (కొలొస్సయులకు 3:13 )

Free Digital Copy From ServeNow



*"నేను వారి దోషముల విషయమై దయ గలిగివారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసి కొనననని ప్రభువు సెలవిచ్చుచున్నాడు."* (హెబ్రియులకు 8:12)

*"మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును."* (1 యోహాను 1:9)

## క్షమాపణ అన్నది కష్టమైనది

క్షమాపణను గురించిన ప్రశ్నలు క్రైస్తవులకు ఉండటం అన్నది అసాధారణమైనదేమి కాదు. యేసు శిష్యులు కూడా, *"మా పట్ల తప్పు చేసిన వారిని మేము ఎన్ని సార్లు క్షమించాలి"?* అని యేసును అడిగారు.

మనలో చాలా మందికి క్షమాపణ అన్నది అంత సులువైనది కాదు. మన స్వాభావికమైన స్వభావము మనము ఎప్పుడైతే గాయపడతామో అప్పుడు మనల్ని మనం రక్షించుకునే స్థితిలోనికి వెళ్లిపోతాము. మనము తప్పు చేసినప్పుడు సాధారణంగా క్షమించలేము.

చాలా సంవత్సరాల క్రితం, నెదర్లాండుకు చెందిన ఒక స్త్రీని గురించి నేను తెలుసుకొనే అవకాశం వచ్చింది. నేను ఆమెకు చెందిన అనేక పుస్తకాలకు స్వీడన్‌కు చెందిన ప్రచురణకర్తగా ఉన్నాను. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఆమె జర్మనుల చెరలోనికి తీసుకొనబడి మరియు వారిని శ్రద్ధగా గమనించే ఒక శిభిరంలో ఉంచబడింది. ఆమెపై మోపబడిన నేరము ఏమిటంటే, ఆమె కొంత మంది యూదులకు తన ఇంట్లో ఆశ్రయం కల్పిస్తూ ఉంది దానిని బట్టి వారు సామూహిక హత్యలు చెయబడె శిభిరమునకు వెళ్ళకుండా దాచివుంచబడింది. ఆమె పేరు కోర్రీ.

కోర్రీ సహోదరీయైన బేట్సీ మరియు వారి తండ్రి ఆ సామూహిక హత్యా శిభిరంలో చంపబడ్డారు. ఆమెను తనతో పాటుగా ఉన్న ఇతర ఆడ ఖైదీలతో కలసి నగ్నంగా ఆ శిభిరంలో కాపలాగా ఉంటున్న సైనికుల ముందు కవాతు చేయాలని ఒత్తిడి చేశారు. ఆ యుద్ధము చివరి సమయంలో ఆమెను విడుదల చేశారు, అప్పుడు ఆమె తనకు తన కుటుంభానికి హాని చేసిన వారందరినీ కూడా క్షమించాలి అని అనుకుంది. ఏమైనప్పటికీ, కొన్ని సంవత్సరాల తరువాత, ఆమె జర్మనీలో ఉన్న ఒక చర్చ్ లో క్షమాపణను గురించి మాట్లాడుతూ ఉన్నప్పుడు, క్షమాపణ అన్నది ఎంతో కష్టమయ్యింది. ఆమె ఈ విధంగా ఒక కథను చెప్పింది:

Free Digital Copy From ServeNow



మ్యునిక్‌లోని ఒక ఆదివార ఆరాధనలో పాత జైలు అధికారిని చూశాను. అతను రావెన్స్ బ్రుక్ జైలు శిబిరములోని స్నానపు గది ద్వారము దగ్గర సైనికుడిగా ఉండే వాడు. అప్పటి నుంచి తానే నేను చూసిన మొదటి జైలు సైనికాధికారి.

నేను జర్మనీలో క్షమాపణను గురించి మాట్లాడుటకు ఒక చర్చ్ కు వెళ్లాను. వారు బాంబులు కురిసిన ఆ నెలలో జరిగిన చేదు అనుభవాల సత్యాలను వినటానికి ఇష్టపడుతూ ఉన్నారు. వారికి నేను నాకు ఇష్టమైన మానసిక స్థితిని గురించిన ఒక క్లుప్త చిత్రాన్ని వారికి ఇచ్చాను. నాలాంటి సముద్రము దగ్గరే పెరిగిన నాలాంటి వారికి వారి ఆలోచనల నుంచి అది ఎప్పటికి దూరం కాదు అన్న ఉద్దేశముతో నేను ఆ విధంగా చేశాను. అది, ఆ స్థలంలో క్షమించబడిన మన పాపములు పారవెయ బడతాయి అని నేను అనుకోంటాను. మనము మన పాపములను ఒప్పుకొన్నప్పుడు, దేవుడు వాటినన్నిటిని కూడా ఎప్పటికీ, ఆ లోతైన సముద్రంలో పారవేస్తాడు అని చెప్పాను.

నేను ఆ సైనికుని వైపు చూశాను, తాను ప్రజలకు ఎదురుగా నడుచుకొంటూ ముందుకు వెళుతూ, ఆరాధన ముగిసే సమయానికి, ఆ భవనాన్ని విడిచి వెళ్లాడు. ఒక్క క్షణం నేను పైన వేసుకొనే కోటు మరియు గోదుమ రంగులో ఉన్న టోపీ చూశాను; ఆ తరువాత, ఒక నీలిరంగు యునిఫారంను ధరించి మరియు ఒక టోపీ దానిపై ఒక పుర్రె బొమ్మ దానిపై రెండు ఎముక బొమ్మలు అడ్డంగా ఉన్నాయి. అది చాలా వేగంగా వెనుకకు వచ్చి: ఒక పెద్ద గదిలో పెద్ద పెద్ద లైట్ల వెలుతురులో; ఒక విషాదకరమైన బట్టల మరియు కాలి జోళ్ళ గుట్ట ఆ గది మధ్యలో కనిపించింది; ఆ వ్యక్తి ముందు అలా బట్టలు లేకుండా నడుచుకుంటూ వెళ్లటం అన్నది అవమానకరమైనది. నేను, పదునైన ఎముకల క్రింద వేదాంతముతో కూడిన చర్మము లాగా, నా ముందు నా సహోదరీ బలహీనంగా ఉండటం చూస్తూ ఉన్నాను.

ఇప్పుడు అతను నా ముందు నిలుచుని ఉన్నాడు, చేతిని ముందుకు చాపి: 'ఒక మంచి సందేశము! మన పాపములన్ని కూడా సముద్రపు లోతుల్లో విసరి వేయబడతాయి అని తెలుసుకోవటం నిజంగా ఎంత మంచిగా ఉంది! '

మరి నేను, ఎంతో నేర్పుగా క్షమాపణను గురించి మాట్లాడాను, ఆ చెయిని నాచెత్తో కలపకుండా, నా చేతి బ్యాగ్ లోనే నా చేయిని ఉంచుకొన్నాను. ఆయన నిజానికి నన్ను గురుతు ఉంచుకొని ఉండడు, ఆ వేల మంది ఆడవారిలో ఒక జైలు అధికారి నన్ను ఎలా గురుతు ఉంచుకొంటాడు?

Free Digital Copy From ServeNow

కాని నేను ఆయనను గురుతు ఉంచుకొన్నాను మరియు తోలు కొరడా అతని బెల్టుకు వ్రేలాడుతూ ఉంది . నన్ను చెరలో ఉంచిన వారిలో ఒకరితో ముఖా ముఖిగా నిలుచునె సమయం వచ్చింది మరియు నా రక్తం గడ్డ కట్టుకొని పోతుంది.

'నీవు నీ ప్రసంగంలో, రావెన్స్ బ్రుక్ అని చెప్పేవు, నేను అక్కడ చెరసాల శిభిరంలో సైనికునిగా పని చేశాను' అని అతను నాతో చెప్పాడు. అతను నన్ను గురుతు పట్టలేదు.

'ఆ తరువాత తను తన గురించి చెపుతూ పోతూ ఉన్నాడు,' నేను క్రైస్తవుడిగా మారాను. నేను చేసిన క్రూరమైన పనులను దేవుడు క్షమించాడు అని నాకు తెలుసు, కాని అది నేను నీ పెదవుల నుండి వినాలనుకొంటున్నాను. మరల, తిరిగి అతని చెయిని నా ముందుకు చాపి, నీవు నన్ను క్షమించగలవా? అని అడిగాడు.

నేను అక్కడ నా పాపములు మరలా మరలా క్షమించబడిన దానిగా నిలుచుని ఉన్నప్పటికీ , నేను క్షమించలేక పోతున్నాను. బేట్సీ ఆ స్థలంలో మరణించింది, ఆ భయంకర మరణమునకు కారణమైన ఇతడు కేవలం ఒక చిన్న క్షమాపణతో దానిని తుడచి వేయాలని అనుకొంటున్నాడా ?

అతను అక్కడ చాలా క్షణాలు నిలుచోలేడు, చేయిని బయటకు తీశాను, కాని నేను ఎప్పుడూ ఎదుర్కోనని ఒక కష్ట సమయాన్ని ఎదుర్కొన్నాను.

నేను దానిని చేయాలి, నాకు తెలుసు ఆ విషయం. దేవుడు క్షమిస్తాడు అన్న సందేశంలో ఒక ముఖ్యమైన నిబంధనగా ఉంది: మనలను బాధించిన వారిని మనం క్షమించాలి. *"నీవు వారిని క్షమించని పక్షంలో, నీ పరలోకపు తండ్రి నీ పాపములను క్షమించడు."*

అది కేవలం దేవుని ఆజ్ఞ మాత్రమే కాదు, కాని అది ప్రతి దిన అనుభవము అని నాకు తెలుసు. మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన నాటి నుండి నేను హాల్లాండ్ లో నాజీ సైనికుల చేతిలో చిత్రహింసలు పొందిన భాదితులకు ఒక శిభిరాన్ని ఏర్పాటు చేశాను. వారు వారి గత కాలపు శత్రువులను క్షమించిన వారు ఎవరైతే ఉన్నారో వారు, వారు కలిగి ఉన్న గత జ్ఞాపకాలు ఏమి ఉన్నప్పటికీ, భయటి ప్రపంచములోనికి వచ్చి వారి జీవితాలను తిరిగి కట్టుకొంటూ ఉన్నారు. ఎవరైతే వారి చేదు అనుభవాల నుంచి భయటకు వచ్చారో వారు పనికి రానివారుగా ఉండి పోయారు. అది అంత భయంకరమైన మరియు సాధారణమైనది.

Free Digital Copy From ServeNow



నేను ఇంకా నా గుండెను పొడివి పట్టుకొని ఆ చలిలో అలాగే నిలుచుండి పోయాను. కాని క్షమాపణ అన్నది ఒక భావోద్వేగము కాదు, అది కూడా నాకు తెలుసు. క్షమాపణ అన్నది మన చిత్తమునకు సంభందించినది మరియు ఆ చిత్తము అన్నది మన హృదయ వేడితో నిమిత్తము లేకుండా పని చెస్తుంది. '....సహాయం చేయి!' అని నేను నిశబ్ధంగా ప్రార్థించుకొన్నాను. 'నేను నా చెయిని అందించగలను. నేను ఆ విధంగా చెయగలను. నీవు నాలో ఆ అనుభూతిని కలిగిస్తున్నావు.'

నేను చాలా యాంత్రికంగా నా వైపు చేయి చాచిన అతని వైపు నా చేయిని ఇచ్చాను. నేను ఎప్పుడైతే ఆ విధంగా చేశానో, అప్పుడు ఒక ఆశ్చర్యకరమైన విషయం చోటుచెసుకొన్నది. నా భుజములో కరెంటు ప్రవహించటం ప్రారంభమయ్యింది, అది నా చేతిలోనికి ప్రవహిస్తూ, కలుసుకొన్న మా చేతుల లోనికి ప్రవహించినది. ఆ తరువాత ఆ వెచ్చటి స్వస్థత నా శరీరమంతా ప్రవహించినది, ఆ క్షణం నా కళ్ళు చెమర్చాయి.

'సహోదరుడా, నేను మిమ్మల్ని, నా హృదయపూర్వకంగా క్షమిస్తున్నాను! ' అని చెప్పి నేను ఏడ్చాను, అలా చాలా సేపు మేము చేతులు కలిపి ఉండిపొయాము, ఒకప్పటి సైనికుడు, ఒకప్పటి చెరసాల ఖైదీ. అప్పుడు అనుభవించినంత బలంగా దేవుని ప్రేమను నేను ఎప్పుడు అనుభవించలేదు.

## క్షమాపణ అన్నది మన గ్రహింపు యొక్క ఎంపిక

క్షమాపణ అన్నది మనము చేసే ఎంపిక ద్వారా చేసే చిత్తము యొక్క నిర్ణయము, అది దేవుని పట్ల విధేయత మరియు క్షమించమని ఆయన ఇచ్చిన ఆజ్ఞ వలన ప్రేరేపింపబడుతుంది.

కొలస్సీ 3:13 "*ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనినయెడల ఒకని నొకడు సహించుచు ఒకని నొకడు క్షమించుడి, ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి.*" అని మనలను కోరుతుంది.

## మనము నిజంగా క్షమించబడ్డాము అని ఎలా తెలుసుకొనగలము

నీవు ఎప్పుడైతే తప్పు చేసిన వాడిని తన తప్పునుంచి విడుదల చేస్తావో, అప్పుడు నీవు ప్రాణాంతక కణితిని నీ జీవితంలో నుండి తీసివేసుకో గలవు. నీవు బంధింప బడివున్న వాడిని విడిపించావు, కాని నిజంగా బంధింప బడి ఉన్నది నీవే అని

Free Digital Copy From ServeNow

గ్రహిస్తావు. క్షమాపణ ఫలితముగా వచ్చిన స్వాతంత్ర్యము మనము అనుభవించి నప్పుడే క్షమాపణ అన్నది పరిపూర్ణమౌతుంది అని మనం తెలుసుకొనగలము. మనము క్షమించలేము అన్న దానిని కోరుకొన్నట్లైతే మనమే ఎక్కువగా శ్రమ పడవలసి వస్తుంది. మనము ఎప్పుడైతే క్షమిస్తామో, అప్పుడు ప్రభువు మన హృదయములను ఆగ్రహము నుండి, క్రూరత్వము నుండి, ద్వేషము నుండి మరియు మనల్ని ఇంతకుమునుపు బందీగా ఉంచిన బాధ నుండి విడిపించగలడు. చాలా సమయాల్లో, ఏమైనప్పటికీ, క్షమాపణ అన్నది నెమ్మదిగా జరిగే ప్రక్రియ.

*"ఆ సమయమున పేతురు ఆయనయొద్దకు వచ్చి – ప్రభువా, నా సహోదరుడు నాయెడల తప్పిదము చేసినయెడల నేనెన్నిమారులు అతని క్షమింపవలెను? ఏడు మారులమట్టుకా? అని అడిగెను. అందుకు యేసు అతనితో ఇట్లనెను– ఏడుమారులుమట్టుకే కాదు, డెబ్బది ఏళ్ల మారులమట్టుకని నీతో చెప్పుచున్నాను."* (మత్తయి 18:21–22).

క్షమాపణ అన్నది మనకు అంత సులువైనది కాదు అని యేసు చెప్పిన ఈ సమాధానమును బట్టి మనకు అర్థం అవుతుంది. అది ఒక సారి చేసే ఎంపిక కాదు మరియు మనము అప్పుడు అనుకోకుండా క్షమాపణ అన్న పరిధిలో జీవిస్తాము. క్షమాపణ అన్నది జీవిత కాల క్షమాపణను కోరుతుంది, కాని అది ప్రభువునకు ప్రాముఖ్యమైనది. ఆ విషయము మన హృదయాలలో స్థిరపడే వరకు క్షమాపణను మనం కొనసాగిస్తూనే ఉండాలి.

## మన కోపమును గురించి మనం వ్యవహరించవలసిన మరియు న్యాయము అవసరమై ఉన్నది

పాపము పట్ల మరియు అన్యాయమును బట్టి కోపముగా వ్యవహరించటం అన్నది సర్వసాధారణం, ఇతరుల పాపమును బట్టి వారిని విమర్శించటం అన్నది మన పని కాదు. అన్యాయమును అదుపు చేయమని మనం దేవుని ప్రార్థించాలి, వ్యక్తి యొక్క జీవితమును గురించి తీర్పు తీర్చుట అన్నది దేవుని యొక్క పని, మరియు మనము ఆ విధమైన ప్రార్థనను ఆయన పాదముల యొద్ద ఉంచాలి. మనము ఇక ఎప్పటికి కోపమును కలిగి ఉండకూడదు. *"తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మునుగూర్చి తీర్పు తీర్చబడదు; నేరము మోపకుడి, అప్పుడు మీ మీద నేరము మోపబడదు"* (లూకా 6:37).

Free Digital Copy From ServeNow



## ఎందుకు మనం క్షమించాలి

మనం క్షమించుటకు గల బలమైన కారణం ఏమిటంటే, క్షమించమని యేసు మనకు ఆజ్ఞాపించాడు. మనము క్షమించినట్లైతే, మనము కూడా క్షమించ బడతాము అని వాక్యంలో మనం నేర్చుకొన్నాము.

*"మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు."* (మత్తయి 6:14-15).

*"మీకు ఒకనిమీద విరోధ మేమైనను కలిగియున్నయెడల, మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి. అప్పుడు మీ పరలోకమందున్న తండ్రియు మీ పాపములు క్షమించును"* మార్కు 11:25-26.

## క్షమించుటకు తీసుకోబడిన నిర్ణయము హృదయ మార్పునకు నడిపిస్తుంది

మనము క్షమించుట అన్న ఎంపిక మన జీవితంలో చేయుట ద్వారామనము ఆయనకు లోబడుటకు మరియు మన ఉద్దేశాల ద్వారా ఆయనను సంతోషపరచుటకు మనం కలిగి ఉన్న మన కోరికలను తీసుకోన్న మన నిర్ణయమును దేవుడు ఘనపరుస్తాడు. ఆయన తన సమయములో పనిని ముగిస్తాడు. మన హృదయాల్లో క్షమాపణ యొక్క కార్యము (దేవుని పని) జరిగే అంత వరకు మనము విశ్వాసము ద్వారా (మన పని) క్షమిస్తూనే ఉండాలి.

*"మొదటి దినమునుండి ఇదివరకు సువార్త విషయములో మీరు నాతో పాలివారై యుండుట చూచి, మీలో ఈ సత్క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినమువరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను. గనుక మీ అందరి నిమిత్తము నేనుచేయు ప్రతి ప్రార్థనలో ఎల్లప్పుడును సంతోషముతో ప్రార్థనచేయుచు, నేను మిమ్మును జ్ఞాపకము చేసికొనినప్పుడెల్లను నా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను."* (ఫిలిప్పీయులకు 1:3-6)

## నీకు నీవు క్షమించుకోవటాన్ని గురించి బైబిల్ ఏమి చెబుతుంది

నీకు నీవుగా క్షమించుకొవటం అన్న ఆలోచనను గురించి బైబిల్ ఎప్పుడు మాట్లాడదు. దానికి బదులుగా ఇతరులు మనకు వ్యతిరేకముగా తప్పు చేసినప్పుడు

Free Digital Copy From ServeNow



వారిని క్షమించమని చెబుతుంది. మనము దేవుడు యింతకు మునుపే మన పాపములకు చెల్లించిన వెల ఆధారంగా దేవుని క్షమాపణను కోరుకొన్నట్లయితే, ఆయన మనల్ని క్షమిస్తాడు. *"మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును."* (1 యోహాను 1:9)

మనము పాప భానిసత్వము నుంచి విడిపింప బడినప్పటికీ, మనము అందులోనే పడి దొర్లుతూ ఉంటాము మరియు మనము విడిపింపబడని వారము అన్నట్లుగా ఉంటూ ఉంటాము. ఆ విధంగా, తప్పుడు భావనలతో, మనము క్రీస్తులో క్షమించ బడిన వారము అన్న నిజాన్ని అంగీకరిస్తు ఉన్నాము, కాని మరలా సాతానుని యొక్క అబద్ధము అయిన ఇంకనూ అపరాధులమె అందుకే అపరాధభావనను కలిగి ఉన్నాము అని నమ్ముతు ఉన్నాము.

బైబిల్ చెబుతున్న విషయం ఏమిటంటే, ఎప్పుడైతే దేవుడు క్షమించాడో, "ఆయన *ఇంక ఎన్నటికినీ వారి పాపములను జ్ఞాపకము చేసికొనను"* (యిర్మీయ 31:34) అని చెబుతున్నాడు.

ఆయన మనలను క్షమిస్తాడు కాబట్టి అన్నిటినీ ఎరిగిన దేవుడు వాటిని మరచిపోతాడు అని కాదు కాని, ఆయన తనను తన పాపపు జీవితమును జ్ఞాపకము చేసికొనకూడదని నిర్ణయించుకొంటాడు లేదా మన పాపము ఇతరుల పైన నెట్టాలని అనుకోడు. మన పాత పాపములు మన మనస్సుల్లోనికి వచ్చినప్పుడు మనము వాటిల్లోనే ఉండిపోవటానికి కోరుకొంటాము (అపరాధ భావనలతో), లేదా మనల్ని క్షమించిన అద్భుతమైన దేవుని యొక్క ఆలోచనలతో నింపబడతాము మరియు దానిని బట్టి మనము ఆయనకు వందనములు చెబుతాము మరియు స్తుతి చెల్లిస్తాము. *"మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటి మీద ధ్యాన ముంచుకొనుడి."* (ఫిలిప్పీయులకు 4:8).

ఎవరైతే వారిని వారు క్షమించుకొరొ వారు వారి గతాన్ని దాటి ముందుకు వెళ్లలేరు. వారికి వారి గత పాపములను మరచిపోవటం ఇష్టం లేదు, బదులుగా వారు ఆజ్ఞాపకాలను వారి మనస్సులో ఉంచుకొవటానికే ఇష్టపడతారు. ఇది కూడా పాపమే, దీనిని కూడా ఒప్పుకొని దానిని విడిచిపెట్టాలి. మనము మానసికంగా

Free Digital Copy From ServeNow



పాపమును బట్టి ఉపశమనం పొందినప్పుడు మరలా అదే పాపమును చేస్తూ ఉన్నాము. ఇది గనుక క్రైస్తవుల జీవితంలో జరుగుతూ ఉన్నట్లైతే, పాపము యొక్క / అపరాధము యొక్క/ పాపము/ అపరాధము నాశనకరమైనదిగా మరియు ఎప్పటికి అంతము లెనిదిగా ఉంటుంది.

మన పాపములు క్షమించబడ్డాయి అని గురుతుంచుకొవటం ద్వారా ఇతరుల తప్పులను క్షమించుటకు సులువవుతుంది. *"పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై యున్నది. అట్టి వారిలో నేను ప్రధానుడను."* (1 తిమోతికి 1:15). క్షమాపణ మనకు గొప్ప రక్షకుడు మనలను క్షమించాడు మరియు ఆయన మనలను తన ప్రేమ విధేయత లోనికి నడిపిస్తున్నాడు అన్న విషయాన్ని గురుతు చెస్తుంది. *"ఏలయనగా శత్రువులమై యుండగా, ఆయన కుమారుని మరణముద్వారా మనము దేవునితో సమాధానపరచబడినయెడల సమాధానపరచబడిన వారమై, ఆయన జీవించుటచేత మరి నిశ్చయముగా రక్షింపబడుదుము."* (రోమా 5:10).

పాపము మన మనస్సులోనికి వచ్చుటకు దేవుడు అనుమతినిస్తాడు. సాతానుడు దానిని చెడు ఉద్దేశముతో చూస్తాడు. కాని దేవుడు దానిని ఒక మంచి ఉద్దేశముతో అనుమతిస్తాడు, ఆయన క్షమాపణను అంగీకరించి మరియు ఆయన కృప యందు మనము ఆనదించాలని కోరుకొంటున్నాడు.

ఎప్పుడైతే నీవు ఇతరులను క్షమించుటలో కష్టమైన సమయమును ఎదుర్కొంటున్నావొ అదే విధంగా దేవుడు ఆ నేరమును మంచి కొరకు ఉపయోగిస్తున్నాడు అని గమనించు. దేవున్ని స్తుతించుటకు ఇది ఒక అసాధారణమైన అవకాశంగా అనిపించుట లేదా? ఇతరులను వారి విశ్వాసములో ఎదుగునట్లుగా నీవు ఎవిధముగా సహాయ సహాకారములను ఇవ్వగలవు? నీకు సంబంధించిన ఏ బలహీనతలు మరియు పాపములు బహిర్గతం అయ్యాయి? ఏ గుణ లక్షణములను కలిగి ఉండుటలో నీవు సవాలు చేయబడ్డావు? ఎవరైతే నీ పట్ల తప్పు చేశాడో ఆవ్యక్తి నీవు పరిణతి చెందు నట్లుగా, ఇతరులకు సహాయ పడునట్లుగా , మరియు ఆయనను ఘనపరచునట్లుగా అతడు దేవుని చేతిలో పనిముట్టుగా వాడబడుతూ ఉండటం నీవు గమనించినట్లైతే, నీవు ఆ వ్యక్తిని క్షమించుటకు ఇంకా సులువు అవుతుంది.

Free Digital Copy From ServeNow

ఆయన విధానములో దేవుడు నీలో పనిచేస్తున్నందుకు దేవునికి వందనములు. పౌలు కొరింథీలో ఉన్న సంఘమునకు వ్రాస్తూ, "*సాధారణముగా మనుష్యులకు కలుగు శోధనతప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు; మీరు సహింపగలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడ నియ్యడు. అంతేకాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతోకూడ తప్పించుకొను మార్గమును కలుగ జేయును.*" (1 కొరింథీయులకు 10:13).

పౌలు రోమా సంఘమునకు కూడా వ్రాస్తూ, "*దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము.*" (రోమా 8:28). అని చెప్పాడు.

## క్షమించలేకపోవటంలో విషము ఉన్నది

చాలా మంది ఆరోగ్యతలో మరియు వారి జీవితంలో పతనమై పోవటానికి గల కారణం వారు ఇతరులను క్షమించలేక పోవటం. అది చేదు అనే విషాన్ని, ద్వేషమును మరియు క్షమించలేక పోవుటను మ్రింగివేయుట లాంటిది.

యేసు మనకు ఒక కథను చెప్పాడు: "*కావున పరలోకరాజ్యము, తన దాసులయొద్ద లెక్క చూచుకొన గోరిన యొక రాజును పోలియున్నది. అతడు లెక్క చూచుకొన మొదలుపెట్టినప్పుడు, అతనికి పదివేల తలాంతులు అచ్చియున్న యొకడు అతనియొద్దకు తేబడెను. అప్పు తీర్చుటకు వానియొద్ద ఏమియు లేనందున, వాని యజమానుడు వానిని, వాని భార్యను, పిల్లలను వానికి కలిగినది యావత్తును అమ్మి, అప్పు తీర్చవలెనని ఆజ్ఞాపించెను. కాబట్టి ఆ దాసుడు అతని యెదుట సాగిలపడి మ్రొక్కి–నాయెడల ఓర్చుకొనుము, నీకు అంతయు చెల్లింతునని చెప్పగా ఆ దాసుని యజమానుడు కనికర పడి, వానిని విడిచిపెట్టి, వాని అప్పు క్షమించెను. అయితే ఆ దాసుడు బయటకు వెళ్లి తనకు నూరు దేనారములు అచ్చియున్న తన తోడిదాసులలో ఒకనినిచూచి, వాని గొంతుపట్టుకొని–నీవు అచ్చియున్నది చెల్లింపు మనెను అందుకు వాని తోడిదాసుడు సాగిలపడి–నా యెడల ఓర్చుకొనుము, నీకు చెల్లించెదనని వానిని వేడుకొనెను గాని వాడు ఒప్పుకొనక అచ్చియున్నది చెల్లించువరకు వానిని చెరసాలలో వేయించెను. కాగా వాని తోడి దాసులు జరిగినది చూచి, మిక్కిలి దుఃఖపడి, వచ్చి, జరిగినదంతయు తమ యజమానునికి వివరముగా తెలిపిరి. అప్పుడు వాని యజమానుడు వానిని పిలిపించి –చెడ్డ దాసుడా, నీవు నన్ను వేడుకొంటివి గనుక నీ*

Free Digital Copy From ServeNow



*అప్పంతయు క్షమించితిని; నేను నిన్ను కరుణించిన ప్రకారము నీవును నీ తోడిదాసుని కరుణింపవలసి యుండెను గదా అని వానితో చెప్పెను. అందుచేత వాని యజమానుడు కోపపడి, తనకు అచ్చియున్నదంతయు చెల్లించువరకు బాధపరచువారికి వాని నప్పగించెను. మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపు తండ్రియు ఆప్రకారమే మీయెడల చేయుననెను."* (మత్తయి 18:23-35)

ఇతరుల పట్ల నీవు నీ తలంపులలో కలిగి వుండే ద్వేష పూరిత ఆలోచనలు అన్నవి హింసతో కూడినటువంటివి.

## క్షమించుట ద్వారా మనము ఎవరికి సహాయపడతాము

మిమ్మల్ని భాదించిన వ్యక్తిని మీరు క్షమించినప్పుడు మీరు ఎవరికి ఎక్కువగా సహాయం చేస్తున్నారు? నీవు ఆ విధంగా చేయుట ద్వారా ఎదుటి వ్యక్తికంటె నీకే ఎక్కువగా సహాయం చేసికొంటున్నావు. మనలను బాధ పరచిన వారిని క్షమించటం అన్నది నిజంగా కష్టమైనది. మనం బాధింపబడినప్పుడు, వారు క్షమాపణ పొందుటకు అనర్హులు అని మనం అనుకొంటాము. వెల చెల్లించకుండా బాధకు కారణమయిన వారిని చూస్తే మనం బాధను పొందుకొన్నాము మరియు వారు విడుదలను పొందుకొన్నారు. ఏమైనప్పటికీ, మనము క్షమించాలని అనుకొన్నప్పుడు మనకు మనమే సహాయం చేసుకొంటున్నాము.

మనము ఇతరులను విడుదల చేయటం ద్వారా వారికి మనం సహాయపడుతూ ఉన్నాము. కాబట్టి దేవుడు ఏమి చేయగలడో దానినే చేస్తాడు. మనము మన నమ్మకమును దేవుని పై ఉంచి, ఆయనకు లోబడకుండా ప్రతీకారము తీర్చుకోనె విధానములో లేదా ఆ పరిస్థితిని గురించి జాగ్రత్తపడుతూ ఉన్నట్లైతే, ఆయన ఆ వ్యక్తితో వ్యవహరించటం పట్ల ఎటువంటి సమస్య లేదు. మనలను బాధించిన వారిని క్షమించుట ద్వారా ఆయన చేతికి వారిని అప్పగించి నట్లైతే, వారితో దేవుడు తనే వ్యవహరిస్తాడు. క్షమాపణ అన్నది దేవుని వాక్యమునకు విధేయత చుపించుటలోని మొదటి మెట్టు. అప్పుడు ఆయన క్లిష్టమైన విధానములో దీవెనలను మనపై తీసుకొని రావటానికి విశ్వాసపాత్రుడు.

క్షమాపణ అనునది దేవుడు మన జీవితంలో కార్యమును జరిగించుటకు అనుమతిస్తుంది. మనము క్షమించలేని విషముతో నింప బడకుండా ఉన్నప్పుడు

Free Digital Copy From ServeNow

మనము ఎంతో సంతోషిస్తాము మరియు మనము శారీరకంగా కూడా మంచిగా ఉంటాము.

మార్కు 11: 22–26 లో క్షమించలేక పోవుట అన్నది మనలో ఉన్న విశ్వాసము పని చేయకుండా అడ్డుకొంటుంది అని యేసు చెప్పాడు. *"అందుకు యేసు వారితో ఇట్లనెను–మీరు దేవునియందు విశ్వాసముంచుడి. ఎవడైనను ఈ కొండను చూచి– నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుమని చెప్పి, తన మనస్సులో సందే హింపక తాను చెప్పినది జరుగునని నమ్మినయెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి; అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను. మీకు ఒకనిమీద విరోధ మేమైనను కలిగియున్నయెడల, మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి. అప్పుడు పరలోకమందున్న మీ తండ్రియు మీ పాపములు క్షమించును."* (మార్కు 11:22–26)

మనము ఇతరులను క్షమించనట్లైతే, మన పరలోకపు తండ్రి మన పాపములను క్షమించడు. మనము ఏదైతే విత్తుతామో దానినే కోస్తాము. మనము దయను విత్తినట్లైతే దయ అను పంటను కోస్తాము. మనము తీర్పును విత్తినట్లైతే తీర్పు అను పంటను కోస్తాము.

నీవు క్షమించుటకు సిద్ధంగా ఉంటావో అప్పుడు నీకు దేవునితో ఉన్న సహవాసము అన్నది సులువుగా ప్రవహిస్తూ ఉంటుంది కాని, అది క్షమించలేక పోవటం ద్వారా ఆ ప్రవాహము ఆగిపోతుంది. క్షమాపణ అన్నది సాతాను మనపై తీసుకొనే అవకాశాన్ని త్రోసివేస్తుంది. పౌలు ఎఫెస్సీ సంఘమునకు వ్రాస్తూ: *"కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించువరకు మీ కోపమునిలిచియుండకూడదు."* అని చెప్పాడు" (ఎఫెస్సీ 4:26). సాతానుడు మిమ్ములను హింసించుటకు అవకాశం ఇవ్వకండి. క్షమించుటకు త్వరపడండి.

ఒక వ్యక్తిని ద్వేషించి మరొకరిని ప్రేమించటం అన్నది కష్టమైనది. మన హృదయాలు సరియైనవిగా లేనప్పుడు ఎవరినైనా సరియైన విధానంలో చూడటం

Free Digital Copy From ServeNow

అన్నది కష్టం. మనలను ప్రేమించే వారిని సైతం మనము క్షమించలేకపోవటం అన్న చెదురు, దుష్టత్వమును బట్టి శ్రమ పడుతూ ఉన్నావేమో.

## ముగింపులో

క్షమాపణను గురించి ముగించ బొయే ముందు ఇక్కడ కొన్ని బలమైన మెట్లు చెప్పబడ్డాయి. అవి పనిచేయాలంటే మనము దేవుని వాక్యమునకు లోబడవలసిన వారమై ఉన్నాము. వాటిని గురించిన సూచనలు ఇక్కడ ఇవ్వబడ్డాయి.

## గ్రహింపుతో కూడిన నిర్ణయమును చేయి

మనకు క్షమించాలి అని అనిపించెంత వరకూ మనం ఆగితే ఇక మనము ఎప్పటికి క్షమించలెము. మనము దేవునికి లోబడునట్లుగా నిర్ణయించుకోవాలి మరియు చేదు ఆలోచనలతో మనలను విషమయంగా చేయాలనుకొనె సాతానుని ఎప్పటికీ ఎదురిస్తునే ఉండాలి. క్షమించుటకు ఒక మంచి నిర్ణయమును చేయి మరియు ఆయన తగిన సమయంలో గాయపడిన నీ భావొద్వేగాలను స్వస్థపరుస్తాడు.

*"మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము. మమ్మును శోధనలోకి తేక దుష్టునినుండి మమ్మును తప్పించుము. మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును."* (మత్తయి 6: 12-14).

## పరిశుద్ధాత్ముని పైన ఆధారపడు

పరిశుద్ధాత్ముని శక్తి లేకుండా మనము క్షమించలేము. మన సొంతగా ఆపని చేయటం చాలా కష్టము. మనము నిజంగా క్షమించుటకు ఇష్టపడుతున్నట్లైతే దేవుడు దానిని జరిగిస్తాడు, కాని మనలను మనం తగ్గించుకొని మరియు ఆయన సహాయము కొరకు వేడుకొవాలి. యేసు శిష్యులపై ఊది, ఇవిధంగా చెప్పాడు, *"పరిశుద్ధాత్ముని పొందుకొనండి"!* (యోహాను 20:22- 23). ఈ క్రింది వచనములో యేసు ఇతరులను క్షమించుటను గురించి ఇచ్చిన సలహా ఇవ్వబడింది.

*"నీవు ఎవరిపాపములైతే క్షమిస్తావో, వారు క్షమించబడిన వారు. నీవు వారిని క్షమించ నట్లైతే వారు క్షమించబడరు."*

Free Digital Copy From ServeNow

దయచేసి దేవుడు నీపై పరిశుద్ధాత్మని ఊదునట్లుగా ప్రార్థించు, దానిని బట్టి నీవు నిన్ను బాధించిన వారిని క్షమించగలుగుతావు.

## దేవుని వాక్యమునకు లోబడు

దేవుని వాక్యము మనకు మన శత్రువులను క్షమించమని చెబుతుంది.

*"వినుచున్న మీతో నేను చెప్పునదేమనగా–మీ శత్రువులను ప్రేమించుడి, మిమ్మును ద్వేషించువారికి మేలుచేయుడి, మిమ్మును శపించువారిని దీవించుడి, మిమ్మును బాధించువారికొరకు ప్రార్థనచేయుడి."* (లూకా 6:27–28).

వారిని దీవించు కాని శపింపవద్దు (రోమా 12:14). దీవించటము అనగా "మంచిగా మాట్లాడటము" మరియు శపించటము అనగా "చెడుగా మాట్లాడటము".

చాలా కాలం క్రితం నిన్ను బాధపరచిన వ్యక్తిని నీవు క్షమించు, అదే విధంగా నిన్నటి దినం నీ విషయాల్లో జోక్యం చేసుకొన్న వ్యక్తిని కూడా క్షమించు. ఆరెండు అసాధారణ విషయాలను కూడా క్షమించు, దానికి సంబంధించిన ప్రతీ వొక్కరిని కూడా క్షమించు. త్వరగా క్షమించు. నీవు ఎంత త్వరగా అది చేయగలవో అంత సులువుగా అది ఉంటుంది. పూర్తిగా క్షమించు. మత్తయి 10:8 ఈ విధంగా చెబుతుంది, "ఉచితంగా మీరు పొందుకొన్నారు, ఉచితంగా ఇవ్వండి". క్షమించటం అనగా తప్పును క్షమించటం, వెల చెల్లించుట నుండి విడిపింప బడటం, క్షమాపణ, పంపివేయ బడటం, రద్దు చేయటం మరియు భేషరతుగా మేలు చేయటం".

నీవు దేవుని పట్ల కోపంగా ఉన్నట్లైతే దేవుని క్షమించు ఎందుకంటే నీ జీవితము నీవు అనుకున్నట్లుగా లేదు. దేవుడు ఎల్లప్పుడూ న్యాయవంతుడు. నీవు అర్థం చేసుకోలేని పరిస్థితులు ఉండవచ్చు, అయినప్పటికీ దేవుడు నిన్ను ప్రేమిస్తూ ఉన్నాడు. నీకు నిజంగా సహాయము చేసే వ్యక్తి నుండి నీవు సహాయము పొందలేక పోవటం అన్నది తీవ్రమైన తప్పుగా పరిగణించాలి.

చేదు నుండి వచ్చే విషము నుండి, ద్వేషము నుండి మరియు క్షమించలేని అనుభవమునుండి నీవు విడుదల పొందుకొ. సామెతలు 4:23 గురుతుంచుకో: *"నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము"*. కాబట్టి క్షమించుటకు మరియు పరిశుద్ధముగా జీవించుట కొరకు దేవుని వాక్యము అనే జలముతో నిన్ను నీవు కడుగుకో.

Free Digital Copy From ServeNow

# ప్రశ్నలు

•మత్తయి సువార్తలో యేసు పరిచర్య యందు మొదటిగా చెప్పబడిన ప్రసంగము ఏది

• పశ్చాత్తాపము అను పదమునకు నిజమైన అర్థము ఏమిటి?

• మన జీవితము కొరకైన దేవుని సూచనలను మనము అనుసరించినట్లుగా అయితే ఫలితాలు ఏమిటి?

• దేవుని ఎదుట విరిగిన మనస్సు కలిగి వుండుట అనగా ఏమిటి?

• నీవు ఇతరులను లేదా నీకు నీవుగా క్షమించుటలో కష్టపడుతూ వున్నావా **?**

• నీవు ఒకవేళ క్షమించ కూడదు అని అనుకు నట్లుగా అయితే ఏమి జరుగుతుంది ?

• మనము క్షమించుటలో అవగాహనతో కూడిన నిర్ణయము ఏ విధంగా తెలుసుకోగలము ?

• క్షమాపణతో కూడిన జీవితమును జీవించుటకుగాను మనము ఎవరిపై ఆధారపడాలి మరియు మనము దేనికి విధేయతను చూపాలి?